క్లుప్తంగా

ఘనంగా బళ్లమ్మ తీర్థం



ప్రత్యేక అలంకరణలో బళ్లమ్మ తల్లి

పెదపూడి: కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా పేరొం దిన పెదపూడి బళ్లమ్మ తీర్థం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి దర్శనానికి మండలం నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలి రావడంతో ఆలయంలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటుచే శారు. స్థానికులు, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చలివేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లు అందిం చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ఎస్‌ఐ శోభన్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీ సులు బందోబస్తు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

సీతానగరం: కాటవరం వద్ద ఆర్టీసీ బస్సును మోటారు సైకిల్‌పై వస్తున్న నాంబత్తుల రాజేష్ ఢీకొట్టడంతో స్వల్ప గాయాలయ్యాయి. బుధవారం సీతానగరం నుంచి రాజమహేంద్ర వరం వెళ్తున్న ఆర్టీసీ బస్సును కాటవరం వద్ద మోటారు సైకిల్‌పై తన ఐదేళ్ల మేనల్లుడిని ఎక్కించుకుని ఎదురుగా వచ్చి రాజేష్ ఢీకొ ట్టారు. దీంతో రాజేష్‌తోపాటు అతని మేనల్లు డికి స్వల్ప గాయాలయ్యాయి. ఆర్టీసీ డ్రైవర్ తప్పులేదని గ్రహించిన జాలిమూడి సర్పంచ్ భర్త, వైఎస్సార్ సీపీ నాయకుడు మద్దిపాటి సుబ్బారావు రాజీ చేశారు.

ముగిసిన ఎన్నికల శిక్షణ



పాలచర్లలో పోస్టల్ బ్యాలెట్ వేసిన ఉద్యోగులు

రాజానగరం: నియోజకవర్గ పరిధిలోని 216 పోలింగ్ కేంద్రాల్లో మే 13న జరిగే పోలింగ్ కోసం 512 మంది పీఓలు, ఏపీఓలు, ఓపీఓ లను నియమించామని రిటర్నింగ్ అధికారి ఎ.చైత్రవర్షిణి తెలిపారు. వీరికి మండలంలోని పాలచర్ల బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణా తరగతులు బుధవారం నాటితో ముగిశాయన్నారు. వీరం తా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కలి ్పంచామని, శిక్షణ వద్దనే ఏర్పాటు చేసిన ఫెసిలి టేట్ సెంటర్‌లో వీరు ఓటు వేశారన్నారు.

ఘనంగా రెడ్‌క్రాస్ దినోత్సవం



రఘుదేవపురంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న మండల రెడ్‌క్రాస్ సభ్యులు

సీతానగరం: రఘుదేవపురం డాక్టర్ సత్యం రమేష్‌బాబు ఆసుపత్రి వద్ద అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని నిర్వహించారు. బుధ వారం మండల రెడ్‌క్రాస్ శాఖ సభ్యులు డాక్టర్ సత్యం రమేష్‌బాబు, పీహెచ్‌సీ డాక్టర్ ఎస్ రాజు, ఎస్.సుధాకర్, ఉపాధ్యాయుడు రాజు తదితరులు రెడ్‌క్రాస్ వ్యవస్థాపకుడు డాక్టర్ జాన్ హెన్రీడూన్ హంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనం తరం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, అవసర మైన వారికి మందులు అందజేశారు. పాదచా రులు, వాహనదారులకు మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎ.సురేష్‌బాబు, హరీ ష, ఎన్‌టీ రామారావు, సురేంద్ర, సూర్యనారా యణ, ప్రసాద్, ఎస్.వెంకట రాజీవ్, రామ్‌చ రణ్, భరత్ తదితరులు పాల్గొన్నారు

అనారోగ్యంతో వలంటీర్ మృతి



సత్యనారాయణ (ఫైల్)

రంగంపేట: కిడ్నీ వ్యాధి కారణంగా అనారోగ్యానికి గురై గత కొంతకా లంగా చికిత్స తీసుకుంటున్న ముకుందవరం గ్రామ వలంటీర్, దివ్యాంగుడైన పూడి సత్యనారాయణ(35) బుధవారం మృ తి చెందారు. పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు ఆయన మృతికి సంతాపం తెలియజేశారు.



కాటవరంలో అందంగా సిమెంట్ రోడ్డు



కాటవరం వద్ద వేసిన తారురోడ్డు

హాయి హాయిలే అలా..

- కాతేరు– సీతానగరం రోడ్డు విస్తరణ
- నాలుగు లైన్లుగా అభివృద్ధి
- పూర్తి కావొచ్చిన రహదారి పనులు

సీతానగరం: ఇక రయ్ రయ్‌మంటూ ప్రయాణం సాఫీగా సాగిపోతోంది.. అతుకులు, గుతుకుల రోడ్డు కష్టాలు తీరిపోయాయి.. బండెక్కితే హాయిగా ముందుకు సాగిపోవచ్చు.. మరికొన్ని రోజుల్లో సీతా నగరం మండల ప్రజల కల సాకారం అవుతోంది. కాతేరు– సీతానగరం రహదారి విస్తరణ ఓ కొలిక్కి వచ్చింది.. కల్వర్టుల నిర్మాణ ప్రదేశాల్లో తప్ప రోడ్డు విస్తరణ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. రఘు దేవపురం నుంచి సీతానగరం వరకూ రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాల్సి ఉంది. గత టీడీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన రాజమహేంద్ర వరం– సీతానగరం ఆర్‌అండ్‌బీ రోడ్డు ప్రస్తుతం సుందరంగా తయారవుతుంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నిధులు మంజూరు కావడంతో నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులు పూర్తి కావొ చ్చాయి. గతంలో రాజమహేంద్రవరం నుంచి కాట వరం వరకూ 7 మీటర్ల రోడ్డు, కాటవరం నుంచి సీతానగరం వరకూ 5.50 మీటర్ల రోడ్డు ఉండేది. రాజమహేంద్రవరం రూరల్ కాతేరు– సీతానగరం ఆర్‌అండ్‌బీ నాలుగు లైన్ల రోడ్డుకు రూ.104 కోట్ల నిధులు ప్రభుత్వం గతంలో మంజూరు చేసింది. కాతేరు నుంచి సీతానగరం వరకూ 18.2 కిలోమీటర్ల పొడవున నాలుగు లైన్ల రోడ్డుకు ఎస్టిమేట్ వాల్యూ రూ.70 కోట్లు రాగా, మరో రూ.34 కోట్లు అవసరం అవుతుందని ప్రతిపాదనలకు నిధులు వచ్చాయి.

పల్లెలు.. ప్రగతి బాటలు

కాతేరు నుంచి సీతానగరం వరకూ గ్రామాల వద్ద సిమెంట్ రోడ్లు నిర్మించి, డ్రైన్లు వేశారు. సిమెంట్ రోడ్డు 10.5 కిలోమీటర్లు ఉంటుంది. మిగిలింది తారు రోడ్డు వేశారు. రోడ్డు పనులు రఘుదేవ పురం శివారు వరకూ పూర్తయ్యాయి. మిగిలిన రఘుదేవపురం వద్ద స్థానికుల అంగీకారంతో రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతు న్నాయి. కాతేరు నుంచి సీతానగరం వరకూ పైపు కల్వర్టులు పూర్తయ్యాయి. డైవర్షన్ రోడ్లు ఏర్పాటు చేసి ముగ్గళ్ల, రాపాక, మునికూడలి, రఘుదేవపురం వద్ద స్లాబ్ కల్వర్టుల పనులు వేగవంతంగా పూర్తి చేశారు. రోడ్డు విస్తరణతో రహదారి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి రోడ్డు పక్కన వేయడానికి రూ.7.84 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. ఆ పనులూ పూర్తి కావొచ్చాయి.

ఎమ్మెల్యే రాజా కృషి ఫలితమే..



కాతేరు– సీతానగరం నాలుగు లైన్ల రోడ్డుగా అవుతుందని ఊహిం చలేదు. వైఎస్సార్ సీపీ అధికారం లోకి రావడంతో ఎమ్మెల్యే జక్కం పూడి రాజా కృషి ఫలితంగా నాలుగు లైన్ల రోడ్డుకు నిధులు రాబట్టి, పనులు పూర్తి చేయించారు. ఇది వ రకూ రాజమహేంద్రవరం వెళ్లాలంటే భయపడేవా ళ్లం. ఇప్పుడు చక్కగా వెళ్లి రావచ్చు. ఈ విధంగా రో డ్డు అవుతుందని కలలో కూడా ఊహించలేదు. నా లుగు లైన్ల రోడ్డు వేయడమంటే ఆషామాషీ కాదు. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సేవలు మరువలేనివి.

– సూరెడ్డి శివకుమార్,
మాజీ సైనికాధికారి, చినవంగలపూడి

గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం



గత ప్రభుత్వం ఈ రోడ్డును నిర్లక్ష్యంగా వదిలేసింది. వైఎ స్సార్ సీపీ ప్రభుత్వం అధి కారం చేపట్టిన తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టిలో ఉం చి నిధులు రాబట్టడంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృషి ఎనలేనిది. కాతేరు నుంచి సీతాన గరం వరకూ నాలుగు లైన్ల రోడ్డు పనులు పూర్తి కావొచ్చాయి. ఇక మీదట సుఖవంతమైన ప్రయాణం సాగించవచ్చు. ఎమ్మెల్యే రాజాకు ధన్యవాదాలు.

– సాదె చంటిబాబు,
ముగ్గళ్ల

ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థనలు

మధురపూడి: కోరుకొండ ఎస్సార్ నగర్‌లోని ఆర్ సీఎం చర్చిలో రెవరెండ్ ఫాదర్ మాణిక్యం ఆధ్వ ర్యంలో బుధవారం మేరీమాత జపమాల ప్రార్థ నలు జరిగాయి. క్రైస్తవులు మేరీమాత పూజిత మాసంగా ప్రత్యేక ప్రార్థనలు, జపమాల చేశారు. కోరుకొండ, కూనవరం, బూరుగుపూడి ఆర్‌సీ ఎం చర్చిల్లోనూ ప్రార్థనలు జరిపారు. ఉపదేసి బెల్లపు డేవిడ్, సంఘ పెద్దలు బూసి వసంతకు మార్, పాతగొలుసు అమ్మాజీ, పింకీ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిఘా



కోరుకొండ సమీపంలో జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్న సెబ్ అధికారులు

మధురపూడి: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రాత్రి వేళల్లో సైతం తనిఖీలు నిరంతరాయంగా సాగుతున్నాయి. సెబ్ కోరుకొండ సీఐ బంగా రురాజు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ విలేకరు లతో మాట్లాడుతూ సెబ్ జిల్లా ఎస్పీ పిట్టా సోమశేఖర్ ఆదేశాల్లో భాగంగా తనిఖీలు నిర్వహి స్తున్నట్లు వివరించారు. కోరుకొండ మండలం పరిధిలోని జాతీయ రహదారిపై వివిధ ప్రాం తాల్లో ప్రైవేట్ వాహనాలను తనిఖీ చేస్తున్నామ న్నారు. వాహనాల్లో నగదు, మద్యం, గంజాయి తరలించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామ న్నారు. సెబ్ కోరుకొండ ఎస్సై వంశీ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనకు జై కొడదాం..

- ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా
- రాజానగరం మండలంలో ఎన్నికల ప్రచారం

రాజానగరం: ప్రజలు బాగుండాలని, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందంజలో నిలిపిన జగనన్న ప్రభుత్వానికి జేజేలు పలుకుదామని ఎమ్మెల్యే, వైఎ స్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా పిలుపునిచ్చారు. మండలంలోని పల్లకడియం, రామస్వామిపేట, పాతతుంగపాడు, కొత్తతుంగ పాడు, రాధేయపాలెం, మల్లంపూడి, ముక్కినాడ, ముక్కినాడపాకలులో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచార రథంపై ఆయా గ్రామాలకు చేరుకుని, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. గడచిన ఐదేళ్లలో చూసిన జగనన్న పాలనను, అందుకున్న సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకుని, ఇవన్నీ కొనసాగాలంటే మరోసారి జగనన్న ముఖ్యమంత్రి కావాలనే విషయాన్ని మరువరాదని రాజా అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన గతం లో ఏ ఎమ్మెల్యే చేయనంతటి అభివృద్ధి పనులను తాను గడిచిన ఐదేళ్లలో చేపట్టానన్నారు. ఇదే ఒర వడిని కొనసాగిస్తూ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పనిచేస్తున్నానన్నారు. తన సంకల్పానికి అందరి తోడ్పాటు ఎంతో అవస రమన్నారు. ఈ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు చేసి, తనను ఎమ్మెల్యేగా, డాక్టర్ గూడూరి శ్రీనివాస రావును ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. తన తండ్రి జక్కంపూడి రామ్మోహ నరావు చూపిన బాటలో పయనిస్తూ, ప్రజా సంక్షే మానికి పెద్దపీట వేస్తున్నానన్నారు. గతంలో తనను గెలిపిస్తే ముగ్గురం పనిచేస్తామని మాటిచ్చానని, ఆ మాటను ఈ ఐదేళ్లు చిత్తశుద్ధితో ఆచరణలో చూప డంతోపాటు తన సతీమణి డాక్టర్ రాజశ్రీ కూడా వైద్య సేవలందిస్తూ నాల్గో వ్యక్తిగా ముందుకు వచ్చిందన్నారు. జక్కంపూడి కుటుంబం నిరంతరం ప్రజల కోసమే ఆలోచిస్తుందని, ప్రజలతోనే ఉం టుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



పల్లకడియంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

అడుగడుగునా జన నీరాజనాలు

ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే జక్కం పూడి రాజాకు ఆయా గ్రామాల ప్రజలు అడుగడు గునా హారతులు ఇచ్చారు. పూల దండలతో స్వాగతం పలికారు. నిరంతరం ప్రజల్లో ఒకనిగా ఉంటూ వివిధ సమస్యల పరిష్కారంలో తమకు అండగా నిలిచింది జక్కంపూడి కుటుంబమేనని, అందుకు తామంతా రుణపడి ఉంటామంటూ నినదించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వైఎ స్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



తూర్పుగానుగూడెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్ రాజశ్రీ

తూర్పుగానుగూడెంలో..

తూర్పుగానుగూడెంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సతీమణి డాక్టర్ రాజశ్రీ ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి, మహిళ లకు బొట్టు పెడుతూ ఈ ఎన్నికల్లో తన భర్త, ప్రస్తుత ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను, రాజమ హేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివా సరావును గెలిపించాలని కోరారు. గడిచిన ఐదేళ్లలో జగనన్న పాలనలో అందుకున్న సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన ప్రయోజనాలను ఏ ఒక్కరూ మరు వరాదన్నారు. ఆమె వెంట స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అనంతరం కోరుకొండ మండలం, గాదరాడలోనూ డాక్టర్ రాజశ్రీ ప్రచారం చేశారు.

చేనేత, పద్మశాలీల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- పెదపూడిలో చేనేత, పద్మశాలీల ఆత్మీయ సమావేశం

పెదపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేనేత, పద్మశాలీల సంక్షేమానికి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. పెదపూడి గ్రామంలో మంగళవారం రాత్రి చేనేత, పద్మశాలీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వైఎ స్సార్ సీపీ రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి పప్పు సిం హాచలం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమా నికి ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మశాలీల అభివృ ద్ధికి వైఎస్సార్ సీపీ కట్టుబడి ఉందన్నారు. పెదపూ డిలో పద్మశాలీల సంక్షేమానికి సామాజిక భవనం నిర్మించామన్నారు. గ్రామంలో రూ.7 కోట్లతో ఆస్ప త్రి, రూ.1.2 కోట్లతో హైస్కూల్, రూ.13 కోట్లతో తాగునీటి చెరువుల ఆధునీకరణ, 600 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. ఈ నెల 13 జరిగే ఎన్నికల్లో అందరు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర చేనేత కార్యదర్శి పప్పు సింహాచలం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో నేతన్న నేస్తం పథకంలో చేనేత కార్మికులకు ఏడాదికి రూ.24 వేలు అందజేశార న్నారు. మూడేళ్ల కాలంలో దాదాపు రూ.576 కోట్లు చేనత కార్మికులకు పంపిణీ చేశారన్నారు. రాష్ట్రంలో పద్మశాలీలకు రెండు ఎమ్మెల్సీ, ఒక ఎంపీ, 7 మున్సి పల్ కార్పొరేషన్ చైర్మన్లు, ఇద్దరికి టీటీడీ బోర్డు మెం బర్ పదవులు, అలాగే పద్మశాలీ, తొగట, దేవాంగ కరిణశాలీ కార్పొరేషన్ల చైర్మన్ల పదవులు ఇచ్చి తమకు ప్రాధాన్యమిచ్చారన్నారు. తామంతా ముఖ్యమంత్రిగా జగన్‌ను, ఎమ్మెల్యేగా సూర్యనారాయణరెడ్డిని, ఎం పీగా గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో పద్మశాలీల సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు పంపన రామకృష్ణ మాట్లాడుతూ చేనేతకు కొత్త ట్రెండ్‌ను క్రియేట్ చేస్తూ ఆర్గానిక్ వస్త్రాల తయారీ వంటి వినూత్న ప్రయోగాలతో ప్రభుత్వం నేతన్నను ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంప తులను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సమ్మంగి దుర్గా ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ మార్ని కామరాజు చౌదరి, చింతకింద రాము, పెనుగొండ శ్రీను, మీసాల నాగరాజు, చీపూరి శ్రీను, తంగెళ్ల రాజు, పందిరి సూర్యప్రకాశ్, పప్పు జోగా రావు, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి దంపతులను గజమాలతో సత్కరిస్తున్న పప్పు సింహాచలం



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

సంక్షేమ సారథికి పట్టం కట్టండి

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- అచ్యుతాపురంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం



అచ్యుతాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

రంగంపేట: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణ రెడ్డికి స్థానిక నాయకులు, ప్రజలు పూలు జల్లుతూ సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికలు పేదలు, పెత్తందా రుల మధ్య జరుగుతున్నాయని, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ పథ కాలు అందాలన్నా మళ్లీ జగనన్నను ముఖ్యమం త్రిగా గెలిపించుకోవాలన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో గ్రామాలు ఎంతో అభివృ ద్ధి చెందాయని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా కేంద్రాలు, పేదల ఆరోగ్యానికి వైఎ స్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశామన్నారు. గతం లో పింఛన్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులంద రికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. ప్రతి నెలా 1వ తేదీ తెల్లవారుజామునే తలుపు తట్టి అవ్వాతాతలకు, దివ్యాంగులకు పింఛన్ ఇచ్చార న్నారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేటు పాఠశాలలకు దీటుగా తయారు చేశామ న్నారు. కార్మికులు, కర్షకులు, రైతులు, విద్యార్థులు, యువత ప్రతి వర్గానికి మేలు చేసిన జగనన్నను మళ్లీ సీఎంను చేసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మం డల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, జెడ్పీకో–ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయిల్, రాష్ట్ర రైతు, చేనేత విభాగాల కార్యదర్శులు రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, పాలాటి నాగేశ్వరరావు, అనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ పోతుల బులివీర్రాజు, సర్పంచ్ చింతపల్లి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రాయుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న రుణం తీర్చుకుందాం

- ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి
- జి.మామిడాడలో ఎన్నికల ప్రచారం

పెదపూడి: ఫ్యాను గుర్తుకు ఓటేసి గడప వద్దకే పథ కాలు అందజేసిన జగనన్న రుణం తీర్చుకుం దామని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి అన్నారు. జి.మామిడాడ గ్రామంలో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెకు గ్రామంలో ప్రతి గడపలో మహిళలు హారతులిచ్చి, పూలమాలలు వేసి ఘనం గా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సత్తి ఆది లక్ష్మి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో మంచి జరిగిన ప్రతి కుటుంబం కృతజ్ఞతగా ఫ్యాను గుర్తుకు ఓట్లేసి మళ్లీ సీఎంగా జగనన్నను గెలిపించు కోవాలన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలందరూ వైఎ స్సార్ సీపీ వైపే ఉన్నారన్నారు. జగనన్నను ముఖ్య మంత్రిగా పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నా రన్నారు. దేశంలోనే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలా ప్రజలకు మంచి చేసే ముఖ్యమంత్రి మరొకరు లేర న్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేస్తే సంక్షేమ పథ కాలు మీ చుట్టూ తిరుగుతాయని, అదే సైకిల్‌కు ఓటు వేస్తే పథకాలు ఎక్కడా అంటూ వారి వెంట తిరగాల్సి వస్తుందని చెప్పారు. అమలవుతున్న సం క్షేమం, జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎం కావాలన్నారు. కార్యక్రమం లో ఎంపీపీ కేతా తులసి, అనపర్తి జెడ్పీటీసీ సభ్యు రాలు సత్తి గీతా వరలక్ష్మి, సర్పంచి లంక మున్ని, ఉప సర్పంచి మేడపాటి తాతారెడ్డి, ద్వారంపూడి సూర్యనారాయణరెడ్డి, మండ రాజారెడ్డి, నల్లమిల్లి వేణురెడ్డి, పప్పు చిన్నారెడ్డి, విప్పర్తి సునీత, ద్వారం పూడి బంగార్రెడ్డి, సబ్బెళ్ల మోహన్‌రెడ్డి, సత్తి సుబ్బారెడ్డి, ద్వారంపూడి భాస్కరరెడ్డి, ద్వారం పూడి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జి.మామిడాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి

ప్రజా సంక్షేమానికి ఓటేద్దాం..

మధురపూడి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జగ నన్న చేపట్టిన ప్రజా సంక్షేమానికే ఓటేద్దామని కోరుకొండ మండల పరిషత్ అధ్యక్షురాలు ఉల్లి వీరవెంకట సత్యసూర్యకుమారి అన్నారు. బుధ వారం కోరుకొండ మండలం జంభూపట్నంలో ఎమ్మెల్యే అభ్యర్థి జక్కంపూడి రాజాకు మద్దతుగా ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న సారథ్యం లో రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమైందన్నారు. అవినీతికి తావులేకుండా అర్హుల బ్యాంకు ఖాతాల్లోనే సంక్షేమ పథకాల నగదును జమ చేసిన ఏకైక నాయకుడు జగన్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పథకాలను అమలు చేయ డంతో పాటు, పేదలకు ఇళ్లు, ఉద్యోగావకాశాలు కల్పించారన్నారు. ప్రతిపక్షాలు కల్లబొల్లి హామీ లతో ప్రజల ముందుకు వస్తున్నాయని, దీనిని నమ్మే స్థితిలో ఎవరూ లేరన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాల న్నారు. సర్పంచ్ ఉల్లి అప్పన్నదొర, వైఎస్సార్ సీపీ మండల మాజీ మాజీ కన్వీనర్ ఉల్లి బుజ్జి బాబు, సర్పంచ్ నాగా సత్తిబాబు, ఈతకోట చినబాబు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఉల్లి చెల్లా రావు, నాయకులు నాగా రమేష్, తోరాట సత్యప్ర సాద్, ఉల్లి గణ తదితరులు పాల్గొన్నారు.



జంభూపట్నంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ వీరవెంకట సత్య సూర్యకుమారి

జక్కంపూడికి గిరిజన సంఘాల మద్దతు

రాజానగరం: రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పాటుపడుతుందని గిరి జన సంఘాల నాయకులు పేర్కొన్నారు. నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మానుపాటి నవీన్, రాష్ట్ర ఎరుకుల ఆత్మ గౌరవ సంఘం అధ్యక్షుడు మద్దెల రామకృష్ణ, ఏపీ యానాది సం క్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కుడమల రామచం ద్రయ్య, ఇతర గిరిజన నాయకులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజాను కలుసుకుని మద్దతు పలి కారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ సీపీకి మద్దతు పలికిన గిరిజన సంఘాల ప్రతినిధులు రాజకీయ చైతన్య యాత్రను చేపట్టి, వివిధ ప్రాంతాల్లో ప్రచారాలు నిర్వహిస్తున్నారు.



జక్కంపూడి రాజాకు మద్దతు పలికిన గిరిజన సంఘాల ప్రతినిధులు